# వాస్తు!

**-శిశిర**

షెల్ఫ్‌లో సామాన్లు సర్ది పెడ్తోన్న నా దగ్గరగా వచ్చి వారన్నారు "ఇల్లు ఎలా ఉంది భానూ?"

"చాలా బావుంది! కాలనీ కూడా బావుంది" చెప్పాను.

"ఉహు, ఈరోజు నీవు వంటచేయక్కర్లేదు. క్యారియర్ తెప్పిస్తా. ప్రయాణం చేసి అలసిపోయావు" అన్నారు ప్రేమగా దగ్గరకు తీసుకుంటూ.

"ఈరోజే పాలుపొంగించమన్నారు అత్తయ్య. వంట ఎంతలో అవుతుందనీ, మీరు తయారయ్యేప్పటికి రెడీ" అని నవ్వుతూ టవల్ అందించాను స్నానానికి వెళ్ళమన్నట్టుగా.

"సరే. ఓకే ఓకే" అంటూ ఆయన బాత్‌రూమ్‌లోకి వెళ్ళిపోయారు.

"అక్కా, రావచ్చా?" అనే పిలుపు విని వంటలో మునిగి ఉన్న నేను వెనుతిరిగి చూశాను. ముద్ద మందారంలా ఉన్న ఓ పదహారేళ్ళమ్మాయి నవ్వుతూ కనబడింది.



ఆ అమ్మాయి చనువుకి ముచ్చటేసింది. ఇంటి గలవారమ్మాయనీ, పేరు సరితనీ తెలుసుకున్నా.

పొయ్యి దగ్గర నేనుపడే అవస్త గమనించింది సరిత. మాటిమాటికీ చేతులు బాత్‌రూమ్‌లో కెళ్ళి కడుక్కోవటం, చుట్టూ తిరిగివెళ్ళి అంట్ల గిన్నెలు పెరట్లో వేయటం వగైరా.

నొచ్చుకుంటూ అంది " ఇది వరకు వంట దగ్గర వసతిగానే ఉండేదక్కా, శరభయ్య పంతులు చెప్పారు" ఈశాన్యానికి సింక్ ఉండొద్దు, ఆ స్థానంలో ఈశ్వరు డుంటాడు, ఈ దొడ్డి గుమ్మం ఇక్కడుండొద్దు యజమానికి కీడు అని."

"ఇంత వరకూ ఎవరూ లేరా ఈ పోర్షన్లో?"

"ఉన్నారక్కా, ఆయనకి స్కూటర్ యాక్సిడెంట య్యింది. వాళ్ళకీ ఇల్లు నచ్చలేదు. వాళ్ళు వెళ్ళిపోయారు. అందుకే నాన్నగారు ఈ మార్పులు చేయించారు."

"బావుంది. అజాగ్రత్తగా ఉంటేనో యాక్సిడెంటల్ గానో అలాంటివి జరగొచ్చు కదా! ఇల్లేం చేసిందీ?"

"అలా అని మనం అనుకుంటాం అక్కా. ఈ కాలనీలో అందరికీ వాస్తు పిచ్చే!"

సరిత బొమ్మల కొలువు పెట్టి ఆ కాలనీలో వాళ్ళనీ, ఫ్రెండ్స్‌నీ పేరంటానికి పిలిచింది.

పేరంటం అయిపోగానే ఆ కార్పెట్ మీద ఎవరికి వారు గ్రూపులుగా తయారయ్ మాట్లాడుకుంటున్నారు. వాళ్ళ మాటల్లో యాభై శాతం వాస్తు గురించే!

"కాదొదినా శరభయ్య పంతులు చెప్పింది అక్షరాలా నిజం! ఆవేపు గేటు తీసి ఈ తూర్పువైపు పెట్టినప్పట్నుంచీ

ఆఫీసులో మీ అన్నయ్యగారి చికాకులన్నీ పోయాయనుకో

"అవును ఆ మధ్య అన్నయ్య ఏవో ఆఫీసు గొడవల్లో బాధ పడుతున్నారని విన్నా" అంది సరితా వాళ్ళ అమ్మ. ఆ పక్కింటి కామేశ్వరమ్మ పుట్టెడు బాధపడ్తూ చెప్పింది. "మొన్న మేమూ చూపించుకున్నాము శరభయ్య పంతుల్ని తీసుకొచ్చి. మాశ్రీనూ చదువు గురించి అడిగాం. ఎంతో శ్రద్ధగా చదివేవాడు వాడు, అలా అయిపోయాడా? మా పెద్ద దానికి పెళ్ళి కుదరకపోవటానికీ, వాడు చదువు మీద శ్రద్ధ చూపించకపోవటానికీ కారణం మా ఇల్లేనట! మీద పోర్షన్లో నయితే మీకు బ్రహ్మాండంగా ఉంది వెంటనే మారండి, కింద మీకు ఏమాత్రమూ బాగోలేదు అని చెప్పారు శరభయ్య పంతులు. మీద అద్దెకున్న వాళ్ళను ందకు మారమంటే మేము ఇల్లు మారతాం కాని సేమిరా కిందకురాము అంటున్నారు"

సరిత కిసుక్కున నవ్వి "వాళ్ళకీ వాస్తు పిచ్చే కాబోలు," అంది ఆమెకి వినపడకుండా.

ఓరోజు సాయంత్రం సరితా వాళ్ళ అమ్మ గేట్లో లబడి ఉంది. నేను వారికోసం నిరీక్షిస్తూ అటుగా న్నాను. మాటల్లో అక్కడున్న మామిడి చెట్టు చూపిస్తూ ది "రేపే చెట్టు కొట్టేమన్నారు!"

"అయ్యో అదేంటాంటీ? చెట్టెందుకూ కొట్టించటం, ట్టు నిండా పూతా, పిందాను, పైగా చల్లని నీడా."

"ఏమోనమ్మా, ఈశాన్యానికి పెద్ద చెట్లు ఉండ డదట, మా పెద్దోడికి ఎవరో చెప్పారట, శరభయ్య తులు కూడా చెప్పారట. ఎంత సంపాదించినా డబ్బు వదట!"

"మన సంపాదన మీదా మనం చేసే ఖర్చులు మీదా రపడి ఉంటుంది కానీ చెట్టేం చేసింది ఆంటీ?"

"ఏమోనమ్మా."

పోనీ ఆంటీ అలా అనుకుందంటే నాకేమీ అనిపించేది . ఇప్పటి యువతరానికి కూడా ఈ మూఢ నమ్మకాలా.

"అన్నయ్య ఈ రాళ్ళ లాకెట్ తెచ్చుకున్నాడక్కా" చూపించింది సరిత.

చేతిలోకి తీసుకు చూశాను సన్నని చైనూ, పచ్చనీ, రాళ్ళున్న లాకెట్.

సరిత అంది "ఈ రాళ్ళు అన్నయ్య రాశికి బాగా స్తాయట! శరభయ్య పంతులు ఇచ్చాడు" అంది.

క్కసారి ఉలిక్కిపడ్డాను.

నా ఉలికి పాటు చూసి సరిత గల గల నవ్వుతూ "ఇక అన్నయ్య బిజినెస్ మూడు పువ్వులూ, యలూ."

రభయ్య పంతులేమైనా మనరాతలు రాయటానికి వుడా? ఇలా జనాన్ని వెర్రెత్తించే పంతుల్ని నీ, నాలుగు దులపాలనీ అనిపించింది.

**ఒక ఆదివారం సరితను తీసుకుని శరభయ్య పంతులింటికెళ్ళా మమ్మల్ని చూసి లేచి ఆ బల్లమీదే బాసింపెట్లు వేసుక్కూర్చున్నారు. అక్కడున్న కుర్చీల్లో మమ్మల్ని కూర్చోమని సైగ చేశాడు.**

**సరిత మూరదుగా చేయిచూపించుకుంది.**

**"ఈ యేడు పరీక్షలు తప్పే ప్రమాదముంది నీకు, నేను రాళ్ళు ఇస్తాను వాటిని వెండి ఉంగరంలో పొదివి వేలుకు పెట్టుకో. డబ్బు తరువాత పంపుదువుగాని రాళ్ళు తీసుకెళ్ళు" చెప్పాడు.**

సరిత ససేమిరా ఒప్పుకోలేదు.

"అన్నయ్య డబ్బు తెస్తాడు. అతని తోటే రాళ్ళు పంపండి" అంది.

ప్రజలను ఫూల్ చేస్తూ బ్రతికే వ్యాపారమని తెలిసిపోయింది. శరభయ్య పంతులు మంచం మీద మూలుగుతూ పడున్న రోగిష్టి భార్యకు ఈ రాళ్ళు కట్టి నయం చేసుకోవచ్చుగా!

కొడుకూ, కోడలూ సరిగా చూడరని తెలిసింది...ఏ చెట్టో, తలుపో మార్చుకోవచ్చుగా"

తన బ్రతుకెందుకు మార్చుకోలేకపోయాడు శరభయ్య పంతులు? పంతుల్ని చూస్తే జాలేసింది. ఎందుకీ వ్యర్థ సంపాదన?

సాయంత్రం సరితా నేనూ మాట్లాడుకుంటూ కూర్చున్నాం. సరిత అంది "వాస్తు లేదంటావా అక్కా?"

"లేకేం. అంతా సైన్సు! ఇల్లు ఎత్తు ప్రదేశంలో, గాలీ, వెలుతురూ వచ్చేట్లుగా కట్టుకోవాలి."

"ఈశాన్యంలో పెద్ద చెట్లు వెలుతురుని ఆపుతాయ్.

**నుయ్యి ఈశాన్యం, వంటిల్లు ఆగ్నేయంలో ఉంటే, సూర్యుడు ఉత్తరాయణం, దక్షిణాయణంలో పరిభ్రమి స్తుంటాడు కాబట్టి అటు సూర్యరశ్మి పుష్కలంగా ఉంటుంది. దక్షిణం వేపు పడక గదులుంటే దక్షిణ పవనాలు వీస్తాయి.**

**"దక్షిణం మరుగుదొడ్లూ, నీరువాడకం వద్దన్నారు పెద్దలు. అటు నుండి గాలి వీస్తుంది కనుక ఆ గాలి ఇంట్లో కి వస్తుంది అనారోగ్యం కదా?**

**ఇల్లు మంచి పద్ధతులతో కట్టుకుంటే ఆరోగ్యంగా ఉంటామని అర్థం. ఆరోగ్యం ఉన్నచోట సిరీసంపదలుం టాయి.**

రావణుడు మంచి నిపుణులచే లంక నిర్మించు కున్నాడు. తన పెడ బుద్ధులతో పతనమయ్యాడే కానీ. వాస్తు వల్ల కాదు కదా!


దశరథుడు పుత్రశోకంతో పోవటం, రాముడు అరణ్యాలు పట్టి వెళ్ళటానికీ వాస్తు కారణం కాదు.

వాస్తు కేవలం ఆరోగ్యంగా, వసతిగాఉండటానికే!

దాని వల్ల ప్రాణ భయం కానీ, ధన నష్టం, పిల్లలు మాటవినకపోవటం, ఉద్యోగ నష్టం ఇలాంటివన్నీ ఉత్త హంబక్.

ప్రజలకు ఇలాంటివి చెప్పి భయభ్రాంతుల్ని చేయటం సంఘానికి ద్రోహం చేయటమే! ప్రజలలో ఇలాంటి అనారోగ్యపు టాలొచన్లను రేకెత్తించటం న్యాయం కాదు.

వెళ్ళటానికి లేస్తూ సరిత అంది "వెలుతురు పడేలా కాస్త కొమ్మలు కొట్టనిస్తా కానీ, ఈ చెట్టును మాత్రం నరకనీయను" అంది కృతనిశ్చయంతో.★




నన్నం సుధాకర్ రావు, కార్టూనిస్ట్, చంద్రశేఖరపురం, రాచర్లపాడు (పోస్ట్), కొడవేలూరు, నెల్లూరు-జిల్లా.